# భగవచ్చింతన పెంచుకోండి! లోకసంబంధమైన వాంఛలు తగ్గించుకోండి!

విశ్వశాంతిని చేకూర్చు విధము నేర్పి
సంకుచిత భావములనెల్ల సమయజేసి
ఐకమత్యము సహజీవనాదికముల
సమత నేర్పుటయె కాదె సరసవిద్య.

బహుళ విద్యలయ్యె వాంఛలు మితిమీరె
పలుకులందు హీరో పనికి జీరో
తెలివితేటలవల్ల కలుగు లాభంబేమి?
కొంచెమైన ఆచరించరయ్య!

**భారతదేశము స్వాతంత్ర్యమును సాధించినదిగాని ఐక్యతను సాధించలేకపోయింది**

కుటుంబము అభివృద్ధి గాంచవలెనన్న, గ్రామము పురోభివృద్ధి గాంచవలెనన్న, దేశము సస్యశ్యామలముగా నుండవలెనన్న మానవులయందు ఐకమత్యము, సంఘీభావము అత్యవసరము. ఈ ప్రపంచమునందు సంఘశక్తికి మించినది మరొకటి లేదు. కనుకనే 'సంఘే శక్తి కలౌయుగే' అన్నారు. ఈనాడు దేశమునందు సంఘశక్తి, ఐకమత్యము క్షీణించిపోవటముచేతనే దేశము అనేక అవస్థలను ఎదుర్కోవలసివచ్చింది. భారతదేశముయొక్క చరిత్రను, పవిత్రమైన సంస్కృతిని ఒక్కతూరి మనము లోతుగా విచారించిన మనకు ఎంతయో దివ్యమైన, నవ్యమైన, భవ్యమైన అంతరార్థము గుర్తించుకోవటానికి వీలవుతుంది. భారతదేశమునందు భాగ్యవంతులుగానీ,

sri sathyasai vachanamrutam

బలవంతులుగానీ, మేధావంతులుగానీ, వైజ్ఞానికులుగానీ, విద్యావంతులుగానీ లేకపోలేదు. రాజకీయ నాయకులుగానీ, దేశాభిమానులుగానీ లేకపోలేదు. కానీ, వీరందరిమధ్య ఐకమత్యము లేకపోవటంచేత దేశము పరాధీనమై అనేక అవస్థలకు గురికావలసివచ్చింది. భారతదేశము స్వాతంత్ర్యమును సాధించినదిగానీ ఐక్యతను సాధించలేదు. దేశము యీనాడు వుండవలసిన రీతిగా వుండలేదంటే దీనికి కారణం ఏమిటి? దేశమంటే కేవలం ప్రత్యేకమైన స్వరూపము కాదు. మనుష్యులయొక్క సమూహమే దేశము. మనిషి అంటే ఏమిటి? మనసే మనిషి. మనస్సు సంకల్పములపై ఆధారపడివుంటుంది. సంకల్పములయొక్క ఫలితమే నిత్య జీవితములో మనము అనుభవించేటువంటి సుఖదుఃఖములు. మానవునియొక్క చర్యలు మంచివిగా వుండినప్పుడే దేశముకూడను మంచి స్థితిని అందుకుంటుంది.

**మానవుడు లక్షలమైళ్ళు అంతరిక్షములోనికి పోతున్నాడుగాని అరయించికూడా హృదయాంతరాళములోనికి పోవడం లేదు**

మానవుడు తన చర్యలను, తన సంకల్పములను పవిత్రమైనవిగా అభివృద్ధిగావించుకోటానికి తగిన కృషి చేయాలి. యీనాడు ప్రపంచము సాంకేతిక విజ్ఞానశాస్త్రముతో విలసిల్లిపోయినది. దీనియొక్క పరిస్థితి యిట్టిది, అట్టిది అని వర్ణించటానికి అతీతమైపోయింది. ఈ విజ్ఞానశాస్త్రముచేత మానవుడు ఎన్నియో సాధిస్తూ వచ్చాడు. క్షణములో అంతరిక్షయానముకూడను చేయగలుగుతూ వచ్చాడు. ఒక్క క్షణములో యావత్ ప్రపంచమును భస్మము గావించే శక్తిని సంపాయించుకున్నాడు. పంచభూతములను హస్తగతం గావించుకుని ఆటలాడుతున్నాడు. కానీ, మానవుడు యీ విజ్ఞానముచేత శాంతిని యేమైనను కొనగలుగుతున్నాడా? తాను భద్రతను పొందగలుగుతున్నాడా? లేదు. కారణం ఏమిటి? ఈ సాంకేతిక విజ్ఞానశాస్త్రము భౌతికమైనటువంటిది. బాహ్యమైనదిగా వుంటున్నది. లక్షలమైళ్లు అంతరిక్షయానము చేస్తూన్నాడేగాని అరయించి హృదయాంతరాళమునకేమైనా చేరుతున్నాడా? మానవత్వము

sri sathyasai vachanamrutam

మనసుపై ఆధారపడివున్నది. ప్రపంచమంతయు మనస్సు, పదార్థముల సమ్మిళిత స్వరూపమే! కనుక, యీ పదార్థము, మనస్సుల చేరిక, యీ రెండింటియొక్క సమ్మిళిత స్వరూపము యీ ప్రపంచము. నిత్యజీవితమంతయు యీ రెండు పదార్థములచేతనే మానవుడు అనుభవిస్తున్నాడు. అనుభవిస్తున్నాడేగాని యీ మనస్సంటే ఏమిటి? అనే విషయమును తెలుసుకొనుటకు తగిన కృషి చేయటం లేదు. పైగా, దీనిని తెలుసుకోలేకపోవటంవలన కలిగే నష్టము యేమీ లేదంటాడు. It does not matter? What is matter అంటే It is not mind అంటాడు. యిదేనా తెలుసుకోటం? Mind అంటే ఏమిటో తెలుసుకోటంలేదు. Matter అంటే ఏమిటో తెలుసుకోటం లేదు. అయితే, నిత్య జీవితమంతయు ఆ రెండింటితోనే కూడి వుంటున్నది. యిదే మానవునియొక్క విజ్ఞానము. యావత్ ప్రపంచమునందు జరుగుతున్న విషయాన్ని క్రోడీకరించి తెలుసుకొనుటకు కృషిచేయుచున్నాడేగానీ తనయొక్క అంతరాత్మతత్త్వాన్ని తను గుర్తించుకొనుటకు ప్రయత్నించటంలేదు. సైన్సుకు, ఆధ్యాత్మికమునకు వుండిన సన్నిహిత సంబంధబాంధవ్యమును గుర్తించటానికి ఒక్కతూరి ప్రయత్నించాలి.

**సైన్సు ఉన్నతస్థాయికి పెరిగిపోతున్నాదిగాని సెన్సెస్ అధోగతికి దిగజారిపోతున్నాయి**

What is mind? What is this అని పరిశోధన చేస్తూ వస్తున్నాడు సైంటిస్టు. కానీ, Saint what is that? What is that? అని పరిశోధన చేస్తూ వస్తున్నాడు. సైంటిస్టుకు, సెయింటుకు వుండిన వ్యత్యాసము యిదే! What is this? What is that?. This and That అని యీ రెండింటి అనుభూతిని మనం చక్కగా గుర్తించుకుంటే మానవత్వము సులభంగా అర్థమవుతుంది.

**పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే**
**పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే**

దేనిని మనం 'యిది' అంటున్నాము? దగ్గర వున్నదానిని 'యిది' అంటున్నాం. దేనికి దగ్గర వుంది? యింద్రియములకు దగ్గరగా వున్నదానిని 'యిది' అంటున్నాము. 'అది' అనేది ఏమిటి? 'అది' అనగా దూరముగా వుండినటువంటిది. దేనికి దూరముగా వున్నది?

యింద్రియములకు దూరంగా వుంటున్నది. Beyond the senses, ఆధ్యాత్మికము. Below the senses, Science. కనుకనే, యీ రెండింటికి మధ్యలోపల ఒక విధమైన అయోమయ స్థితి సంభవిస్తున్నది. యీ senses కి దగ్గర వుంటున్నదానిని concentration అంటున్నారు; beyond senses ను meditation అంటున్నారు. కానీ, beyond senses meditationకు below senses concentration కు మధ్య contemplation అనే border ఒకటి వస్తున్నది. ఈ contemplation cross చేసినప్పుడే meditation start అవుతుంది. యీనాడు సైన్సు అనేది కేవలము ఒక ప్రాకృతమైన అభివృద్ధిని కలుగచేస్తున్నది. సైన్సు వున్నతస్థాయికి పెరిగి పోతున్నాదిగానీ, senses low స్థాయికి దిగిపోతున్నాయి. ఫలితంగా మానవత్వములో వున్న దివ్యత్వాన్ని గుర్తించుకోలేకపోతున్నారు. మానవుడు మితిమీరిన ఆశలతో కుళ్ళిపోతున్నాడు. యీ ఆశలకు అంత్యమే లేదు.

ఈనాడు లోకములో అశాంతికి మూలకారణం ఏమిటి?

**లోకమందు పెక్కు భీకర కృత్యముల్**
**జరుగు కారణంబు అరయవలయు**
**స్వార్థరహిత సేవ సన్నగిల్లుటచేత**
**అర్థరహిత వాంఛలధికమయ్యె.**

మానవుని ఆశలు మితిమీరిపోతున్నాయి. కనుకనే తన మానవత్వమును కోల్పోతున్నాడు. యీనాడు మానవత్వమును మనం అభివృద్ధి గావించుకోవాలి. ప్రతి పదార్థము మానవునకు భయమును కలిగిస్తున్నాది. ఒక్కటి మాత్రమే మానవుని నిర్భయుని గావిస్తున్నాది. అదే వైరాగ్యము. ఈ వైరాగ్యము మనకు యే రీతిగా ప్రాప్తిస్తుంది, ఈ భయమును మనం ఏ రీతిగా దూరం చేసుకోవాలి? దేహముపైనున్న అహంకార, అభిమానములు దృశ్య పదార్థములపైన మమత్వాన్ని పెంచుతున్నాయి. ఈ విధంగా పదార్థములపై మమత్వము పెరుగుకొలది మానవులకు భయము అభివృద్ధి అవుతున్నాది. యీ అభిమాన, మమకార, అహంకారములను అణగద్రొక్కుకున్నప్పుడే మానవత్వము భయమునుండి దూరమైపోతుంది. కనుకనే అహంకార ,అభిమానములను అదుపులో పెట్టుకునే నిమిత్తమై

srisathyasaivachanamrutam

పూర్వము మహర్షులందరు విద్యాభ్యాసము చేసేవారు. విద్యలేనివానిని 'నిరక్షరుడు' అన్నారు. విద్యనేర్చుకున్నవానిని 'సాక్షరుడు' అన్నారు. 'సాక్షర' అనేవాడు ఎవరు? యింద్రియములను నిగ్రహించుకున్నవాడు సాక్షరుడు. యింద్రియ నిగ్రహమునకే 'దమము' అని పేరు. కనుక, దమమును సాధించినవాడు సాక్షరుడవుతాడు.

కలియుగ ప్రభావముచేత యీనాటి విద్యావంతులకు యింద్రియ నిగ్రహమంటే ఏమిటో తెలియటం లేదు. యీ ఆధునిక చదువులందు యింద్రియ నిగ్రహమనేది లేక స్వేచ్ఛావిహారము సలుపుతున్నారు. ఈ కారణంచేత దమము అనేది 'మద'గా మారిపోతుంది. మదమనగా కేవలం మదపుటేనుగువలె వుండటం. దేనిని లెక్కచేయక, చావునుకూడను లెక్కచేయక, ప్రాణములుకూడను లెక్క చేయక, జీవితమును అనుభవించటమే! ఈ దమము, మదముగా మారిపోయినప్పుడు 'సాక్షర'-'రాక్షస'గాకూడ మారిపోతుంది. ఫలితంగా దమమును కోల్పోయిన మానవుడు రాక్షసుడుగా ప్రవర్తిస్తున్నాడు. దయ, ప్రేమ, సహనము, సానుభూతి అనేటువంటి పవిత్రమైన గుణములు అతనియందు యేమాత్రము కనుపించటంలేదు. మానవుడు యీనాడు ఆశలకు గురైపోవటంచే ఆశలకు దాసుడై మానవత్వమునే మరచిపోతున్నాడు.

**ఈనాడు శిరస్సును సమాజముయొక్క అభివృద్ధికి ఉపయోగ పెట్టటం లేదు**

భగవంతుడు ఒక గొప్పమేరు పర్వతమును సృష్టించాడు. ఒకానొక వ్యక్తి బ్రహ్మను దర్శించి యీ మేరు పర్వతముయొక్క అంతరార్థము యేమిటని ప్రశ్నించాడు. అప్పుడు బ్రహ్మ 'నాయనా! నీకు రామాయణం తెలుసా?' అని ప్రశ్నించాడట! రామాయణంలో ఒక విచిత్రమైన వ్యక్తి ఉన్నాడు. వానియొక్క శిరస్సు కడుపుపై వుంటున్నాది. అతనికి 'కబంధుడు' అని పేరు. కబంధుడు అనగా ఏమిటి? శిరస్సు వుంది. కానీ భుజములపైన లేదు. కడుపుపైన వుంటున్నాది. అనగా 'కడుపే అతనికి కైలాసం.' ఎన్ని చదువులు చదివినా, అధికారము చేపట్టినా, ఎంతటి వున్నతస్థాయికి పోయినా నిరంతరము తాను చదివిన చదువులు పొట్టను నింపుకోటంకోసమే! ఈనాడు శిరస్సును పొట్ట నిమిత్తమై వుపయోగపెడుతున్నారేగానీ ప్రకృతియొక్క అభివృద్ధికోసముగానీ సమాజముయొక్క

sri sathyasaivachanamrutam

వున్నతస్థాయికోసముగానీ ఉపయోగ పెట్టటం లేదు. మనము లోపలకు తీసుకోవలసినది ఏమిటి? వదలవలసినది ఏమిటి?

**పాపభీతి, దైవప్రీతి, సంఘనీతి ఈ మూడు ఉండినప్పుడే మానవుడవుతాడు**

నిత్య జీవితములో సత్యమార్గములో నిత్యము అనుభవిస్తూనే వున్నారు. ఒక చిన్న ఉదాహరణము. ప్రతిమానవునకు యిది అనుభూతిలో వుండినటువంటిదే! మనము పవిత్రమైన, రుచికరమైన పదార్థములు లోపలకు పంపుతున్నాం. చాలా రుచికరమైనవేకాకుండా, విలువైనవికూడా పంపుతున్నాము. పవిత్రమైనవికూడను పంపుతున్నాము. కానీ, మనము వెనుకకు విడిచేవి అపవిత్రమైనవి, విలువలేనివి. అశుద్ధమైన పదార్థమును బయటకు పంపుతున్నాము. ఫలమును యీనాడు భుజిస్తే మరునాడు మలమును విసర్జిస్తున్నాము. తీసుకోటం మంచి, వదలటము చెడ్డ. యిదే, ఆధ్యాత్మికముయొక్క అంతరార్థము. మనము లోపల నింపుకోవలసినవి మంచి సద్గుణములు, సదాచారములు, సత్ప్రవర్తన, సద్విద్యలు. దురాచారములు, దుర్గుణములు, అహంకారము, దుర్విద్యలు దూరముగా నెట్టివేయాలి. కానీ, దురదృష్టవశాత్తు చెడ్డనే మనం లోపలకు తీసుకుంటున్నాం. ఇది రాక్షసత్వము కాక మానవత్వమవుతుందా? కాదు కాదు. దివ్యమైన మానవులము మనము. పవిత్రమైన మానవులం మనం. 'జంతూనాం నరజన్మ దుర్లభం.' విలువైన మానవజన్మ ఎత్తికూడను మంచిని మనం కనిపెట్టలేకపోతున్నాము. మంచిని మనం స్వీకరించలేకపోతున్నాం. జీవితమంతయు ధనాపేక్ష, ధనాపేక్ష. ఈ ధనాపేక్షలోపలనే మనయొక్క జీవితమును అంత్యము గావించుకుంటున్నాము. సమాజముయొక్క స్థితినే మనం మరచిపోతున్నాము. సమాజములోనే మనం బ్రతుకుతున్నాము. సమాజముయొక్క ఆనందమునే మనం అనుభవిస్తున్నాము. కానీ సమాజమునకు కృతజ్ఞత అనేది మనం అందించలేకపోతున్నాము. కనుక, మొట్టమొదట కృతజ్ఞులుగా వుంటుండాలి. మానవత్వము దేనికోసం వచ్చింది? మూడే మూడు సూత్రములలో నిండి వుంటున్నది. Bend the body, mend the senses, end the mind. యీ మూడింటిపైననే జీవితమంతా ఆధారపడివుంటున్నాది. శరీరమును వంచి మనము

sri sathyasaivachanamrutam

పని చెయ్యాలి. 'కర్మణ్యేవ అధికారస్తే మాఫలేషు కదాచన'. కర్మాధికారులుగా వుంటున్నాము. కానీ, యీనాడు శరీరమును వంచటంలేదు. కర్మలో ప్రవేశించటం లేదు. యింద్రియములను నిగ్రహించటం లేదు. మనస్సును స్వాధీనం చేసుకోటం లేదు. కనుకనే మానవత్వమును పూర్తిగా కోల్పోతున్నాము. ఈనాడు పాపభీతి, దైవప్రీతి, సంఘనీతి పూర్తిగా పోయింది. కనుక, మానవత్వములోపల పాపభీతి, దైవప్రీతి, సంఘనీతి యీ మూడు వుండినప్పుడే మానవుడౌతాడు.

**ప్రాంతీయ దురభిమానములు, కులమత ద్వేషములు, స్వార్థ స్వప్రయోజనములు మానవత్వమును నిర్మూలముగావిస్తున్నాయి**

ఈ సొసైటీలో మనం వుంటుండి ఏమి చేస్తున్నాము? మన యీ అభివృద్ధులన్నీ సొసైటీలోనే వస్తున్నాయి. యీ చదువులే మనం నిజంగా చదవాలి. అప్పుడే నిజమైన మానవులుగా తయారౌతాం.

**నేటి విద్యలు తెలివితేటలనే పెంచు**
**కొంచెమైన గుణము పెంచబోవు**
**కోటి విద్యలుండి గుణము లేకున్నచో**
**ఫలమదేమి వాని విలువదేమి?**

ఏమిటి యీ చదువులయొక్క విలువ? ఏమిటి యీ చదువులయొక్క రహస్యము?

**చదివి వ్రాయ నేర్చినవారందరు విద్యావంతులేనా?**
**కాలేజి డిగ్రీని పొంద విద్యావంతుడగునా?**
**సుజ్ఞానము సుకృతములు లేని విద్యలు సద్విద్యలగునా?**
**బ్రతుకుటకే విద్యయన్న బ్రతుకుటలేదె పశు పక్షులు!**

బ్రతకటానికి కాదు విద్య. Not for living, but for life. యీనాడు యీ సత్యాన్ని మనం గుర్తించుకోలేకపోతున్నాం. ఈనాడు చదివిన తక్షణమే ఉద్యోగం, ఉద్యోగం. చదువుకు, ఉద్యోగానికి వుండిన సంబంధబాంధవ్యమును త్రుంచి వేయాలి. స్వశక్తిపై మనం

ఆధారపడాలి. సమాజసేవలో పాల్గొనాలి. తన స్వార్జితమును తాను అనుభవించాలి. జీవితము పెరిగేకొలది తల్లి తండ్రులపైన భారమువైచి, లోకముయొక్క తత్త్వాన్ని విస్మరించి, తన జీవితమునే విస్మరించి యిదియే జగత్తని భావిస్తున్నారు. యిది సరియైనది కాదు. మానవత్వములో వుండిన దివ్యత్వాన్ని కించిత్తైనా గుర్తించటానికి ప్రయత్నించాలి. అందరు ఒక తల్లి బిడ్డలుగా వుంటుండాలి. భారతీయులందరిది ఒకే మతము, ఒకే సంస్కృతి. ఈ సత్యమును మనం గుర్తించుకోలేకపోతున్నాం. ప్రాంతీయ దురభిమానములు, కులమత ద్వేషములు, స్వార్థ స్వప్రయోజనాలు మానవత్వాన్ని నిర్మూలం గావిస్తున్నాయి.

There is only one caste; the caste of humanity
There is only one religion; the religion of love
There is only one language; the language of the heart

మానవ జీవితమును మనం అభివృద్ధి గావించుకోవాలి. నేటి మానవుడు మానవత్వమును మరచిపోతున్నాడు. తన దివ్యత్వమును తెలుసుకోలేకపోతున్నాడు.

**ఆకారమానవుడు కాదు, ఆచరణ మానవుడు కావాలి**

ప్రేమస్వరూపులారా! మనకు వుండిన యీ ఐదు యింద్రియములను చక్కగా మనం వినియోగించుకోవాలి. అప్పుడే మనలో పవిత్రమైన భావాలు అభివృద్ధి అవుతూవుంటాయి. మనం మానవత్వమునకు చెందినవారమనే సత్యాన్ని గుర్తించాలి. మానవుడు రెండు రీతులైన సన్నిహిత సంబంధబాంధవ్యములతో వుంటున్నాడు. "నేను మానవుడను", "నేను మానవుడను" అనేది పూర్తి సత్యము కాదు. యిది కేవలం సగం సత్యము మాత్రమే! యింక రెండవ సత్యము ఏమిటి? "నేను పశువును కాను". యీ రెండింటిని చేర్చినప్పుడే మానవుడు మానవుడుగా జీవిస్తాడు. మానవునియొక్క గుణములను పెంచుకోవాలి. పశువును కాను అనుకున్నప్పుడు పశుగుణములను దూరం చెయ్యాలి. క్రోధము, అహంకారము, అసూయ, ద్వేషము యివన్నీ పశుగుణములు. ప్రేమ, సహనము, త్యాగము, సత్యం యివంతా మానవగుణములు. యిలా రెండింటిగా మానవత్వమును విభాగము చేసినప్పుడే మానవుడు మానవుడుగా బ్రతుకుతాడు. ఆకార మానవుడు

sri sathyasai vachanamrutam

మానవుడుకాదు. ఆచరణ మానవుడు కావాలి. యిదే మనము నేర్చుకోవలసిన విద్య. యిదే బ్రహ్మవిద్య. యిదే ఆత్మవిద్య. యిదే అద్వైత విద్య. యిదే ఆధ్యాత్మిక విద్య. యీ పుస్తకములతో నేర్చుకునే విద్య అంతా పుస్తకం, మస్తకం, రెండింటిని ఏకం చేస్తుంది.

ఈనాడు ప్రపంచములో జ్ఞానము ఐదు రకములుగా వుంటున్నాది. సర్వ సామాన్యముగా జగత్తులో నిత్యము అనుభవించేవి రెండే రెండు. ఒకటి bookish knowledge; రెండవది superficial knowledge. ఇక మూడవది general knowledge, నాల్గవది discrimination knowledge, ఐదవది practical knowledge. యీనాటి విద్యార్థులకు General knowledge zero. యింక practical knowledge వరకు ప్రయాణం చేయటం లేదు. ఈ bookish knowledge లో ఎంతకాలం? Bookish knowledge today తరువాత allergy. యింక tomorrow వరకు పోనక్కరలేదు. యీనాటి పిల్లలందరు పుస్తకాన్ని మస్తకంగా మార్చుకొని, పరీక్షహాలులోకి పోయిన తక్షణమే యీ మస్తకంలో వున్నదంతా పేపరులో గుమ్మరించి ఖాళీ బుర్రతో యింటికి తిరిగి వస్తున్నారు. యిలాంటి విద్యావంతులు దేశానికి ఏమి పేరు తేగలరు? ఆ నేర్చిన విద్యలే తన దగ్గరలేవు. దేశానికి ఈనాడు సరియైన నాయకులు కావాలి. యీనాటి బాలబాలికలే భావిభారతోద్ధారకులుగా వుండాలి. యీనాటి నాయకులుకూడా ఒకనాడు విద్యార్థులే! కనుక విద్యార్థులే భవిష్యత్తులో leaders, pleaders.

మానవుడు విశాలమైన హృదయాన్ని పెంచుకోవాలి. సంకుచితమైన భావాలు వుండకూడదు. Expansion of Love; not contraction of Love. ఈనాడు విశాలమైన భావములు లేకపోవడంచేత, కేవలం సంకుచితమైన భావములు వుండటంచేత, లాయర్సుగానీ, డాక్టర్సుగానీ, కఠినమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు. ఒక ప్రాణం పోతున్నాసరే, వారికి మందు యివ్వరు. 'ముందు డబ్బు పెట్టు,' అంటారు. మన భారతదేశ పవిత్రత అంతా యీ విధంగా నశించి పోయింది. పూర్వము భారతదేశము అతిథి, అభ్యాగతులను ఆదరించే విషయంలో మొట్టమొదటి స్థానములో ఉండేది. అన్నమును అమ్మటమంటే మహా పాపమని భావించేవారు, భారతీయులు. యింక రెండవది, విద్యను



sri sathyasai vahini / vachanamrutam

ఉచితంగా అందించేవారు. గురువులను గ్రామస్థులే పోషించేవారు. వారు ఉచితంగా విద్యనందించేవారు. యింక డాక్టర్సు, రోగిని చూసి మందులు ఉచితంగా యిచ్చేవారు. యిది భారతీయ ప్రాచీన సంస్కృతి. అనాది కాలమునుంచి యిలాంటి పవిత్రమైన కార్యములాచరిస్తూ వచ్చినటువంటిది, భారతదేశము.

**ఏనాడు భారతదేశములో విద్యను, అన్నమును, మందులను అమ్ముకోవటం ప్రారంభమైందో ఆనాడే భారతదేశ పవిత్రత నశించిపోయింది**

ప్రాచీనకాలమునుండి భారతదేశము అన్ని దేశములకు ఆధ్యాత్మిక సంపత్తిని అందించి సుస్థిర శాంతి, భద్రతలను చేకూరుస్తూ వచ్చినటువంటిది. ఈనాడు భోజనము అమ్ముకోటము, మందులు అమ్ముకోటం, విద్యను అమ్ముకోటం జరుగుతోంది. ఏనాడు మన భారతదేశములో విద్యను అమ్ముకోటం, అన్నము అమ్ముకోటం, మందులు అమ్ముకోటం ప్రారంభమాయెనో ఆనాడే భారతదేశము పవిత్రత అంతా నశించిపోయింది. తండ్రి యింటికి వచ్చినాగానీ కొడుకు అన్నం పెట్టటం లేదు, యీనాడు. వారు వరండాలో కూర్చుంటారు. కుమారుడు తినేసి బయటకు వస్తాడు. ఏమిటి యీ సంబంధము? ఎక్కడ వుంది మన సంబంధము? Heart to heart, love to love, యిది భారతీయుల సంబంధము. ఈనాడు యేమీ లేదు hellow!, hellow! how are you? Hellow, hellow అంటున్నారే గానీ లోపల hollow. దానిలోకూడను ఒక స్థిరత్వము లేదు. మన భారతదేశము ఆంగ్లేయుల పరిపాలనలోనికి వచ్చినప్పటికి పూర్వము ప్రాచీన సంస్కృతిని దానిలో ప్రవేశపెట్టారు. పూర్వము good bye అనే దానికి చక్కని ఆదర్శము వుంటున్నాది. చిన్న పిల్లవానిని చూచేటప్పటికి "God boy", "God boy" అని పిలిచేవారు. ఈ God boy, good boy గా మారిపోయింది. కొంత కాలానికి good పోయింది, God కూడా పోయింది. Boy అంటూ వచ్చారు. ఆ boy కూడా పోయింది, తరువాత. యిప్పుడు bye bye అయిపోయింది. God boy నుండి bye bye కి రావటం ఎంత హీనమైన స్థితి! అందరూ good boys.

భగవంతునియొక్క నివాసమునకు ఏర్పడినది, ఈ దేహము. 'దేహో దేవాలయ ప్రోక్తో

sri sathyasai vachanamrutam

జీవో దేవ స్సనాతనః'. ప్రతి దేహము భగవంతుని దేవాలయమే! కనుక మనము దివ్యమైన మానవత్వమును దైవత్వముగా మార్చుకోటానికి ప్రయత్నించుకోవాలి. మనము మానవులము. పశువులకంటే ఉన్నతస్థాయిలో వుండేవారము. అట్టి ఉన్నత భావములు, ఉన్నత సంకల్పములు యేనాడు మనము పెంచుకుంటామో ఆనాడే మనము నిజమైన మానవులని చెప్పవచ్చును. అలాంటి జీవితమును మనం గడపాలి. అలాంటి చదువులను మనము ఈనాడు అభివృద్ధి చేయాలి.

పిల్లలలో దోషములేదు. పిల్లలందరు చాలా మంచివారే! వారు నిర్మలమైన, నిశ్చలమైన స్వభావము కలవారు. ఈ పిల్లలను తల్లితండ్రులు పాడు చేస్తున్నారు. టీచర్సు పాడుచేస్తున్నారు. దానివలననే పిల్లల పరిస్థితి దిగజారి పోతున్నాది. తండ్రి అంటే గౌరవము లేదు, పిల్లలకు. దీనికి కారణం ఏమిటి? తండ్రి వీరి తత్త్వమును గుర్తించుకోకుండా స్వేచ్ఛగా వదలిపెట్టివేస్తున్నాడు. మానవునికి మానవస్వేచ్ఛ వుండాలి; పశువు స్వేచ్ఛ కాదు.

**The end of wisdom is freedom,**
**The end of culture is perfection,**
**The end of knowledge is love,**
**The end of education is character.**

యీ విధంగా వుండినప్పుడే పిల్లలు మంచి ఉన్నత స్థితికి రాగలరు. కనుకనే తల్లితండ్రులు పిల్లల బాధ్యతను చక్కగా వహించాలి. యీనాడు తల్లితండ్రులు యేమాత్రం గమనించటంలేదు. పిల్లలు చెడిన తరువాత యేద్చటానికి ప్రయత్నిస్తున్నారు. కాదు కాదు. మొట్టమొదట మన పిల్లలకు చక్కని బోధ చెయ్యాలి. 'ఏమి చేస్తున్నావు, ఎక్కడికి పోతున్నావు,' యీ విధమైన విచారణ జరపాలి. పిల్లలు రాత్రి ఏ రెండుగంటలకో, మూడు గంటలకో వచ్చినప్పుడు తల్లితండ్రులు యేమాత్రం విచారించటం లేదు. ఇక బాధ్యత ఎక్కడ వుంటున్నాది?

## ని **skill** చేస్తే **balance** సరిగా వుంటుంది

యీనాడు దేశమంతా రైటుకు (హక్కుల కొరకు) ఫైటు చేస్తున్నారే గాని, What about

sri sathyasai vachanamrutam

responsibility? Right and responsibility రెండూ రెండు రెక్కలవంటివి. రెండూ రెండు చక్రాలవంటివి. కానీ యిప్పుడు ఒకటి పోయింది. Only right, no responsibility. కనుకనే, మానవత్వము పూర్తిగా దిగజారిపోయింది. తెలివితేటలు పెరిగిపోయినాయి. మొట్టమొదట knowledge; రెండవది skills; మూడవది balance; నాల్గవది insight. మీకు knowledge దండిగా వుంటున్నాది. ఆ knowledge ని skill చేస్తే balance సరిగా వుంటుంది. కానీ యీనాటి పిల్లలు knowledge ని skill చేయటం లేదు, kill చేస్తున్నారు. అందుచేత balance తప్పిపోతున్నాది. యీ skill అనేది kill అనేది ఏమిటి?

**See no evil, see what is good,**
**Talk no evil, talk what is good**
**Hear no evil, hear what is good**
**Think no evil, think what is good**
**Do no evil, do what is good**
**This is the way to GOD.**

యిదీ skill చెయ్యటమంటే! ఇక bad looks, bad hearing, bad talk, bad thoughts, bad actions, kill క్రిందకు వస్తాయి.

పిల్లలు యింత చదువులు చదివి ఈ విషయాన్ని ఎందుకు గుర్తించటానికి ప్రయత్నించటం లేదో చాలా ఆశ్చర్యంగా వుంటున్నాది. ఒక రేడియోను మనం పెట్టుకొని స్టేషనును ట్యూను చేసుకున్న తరువాత వాల్యూమ్ తక్కువ చేసుకో, ఎక్కువ చేసుకో, ఒక గంట రేడియోను మనం వుపయోగపెట్టామంటే ఎన్ని యూనిట్స్ కరెంటు వృథా అయిపోతున్నాది? అదే రీతిగా మన దేహం ఒక రేడియో, మనయొక్క పాటలు, ఆటలు, మాటలు యివన్నీకూడను దుర్వినియోగం చేస్తున్నాము. దీనివల్ల మన energy ఎంత waste అయిపోతున్నాది? Energy అంటే ఏమిటి? అదే దైవత్వము. కాబట్టి matter+energy=God. God అనేది ప్రత్యేకంగా లేదు. ప్రపంచమే భగవత్స్వరూపము. “విశ్వం విష్ణు స్వరూపం”– ఈ విధమైన భావాన్ని గుర్తించుకొని మన జీవితమును భగవత్ క్రియగా మనం అచరించాలి. పెద్దలను గౌరవించాలి. సరియైన రీతిగా ప్రేమించాలి.

sri sathyasai vachanamrutam

యీనాడు ప్రేమ అనేది పిల్లలకు తెలియనే తెలియదు. దీనికికూడను కొన్ని కారణములు వుంటున్నాయి. యీనాటి పిల్లలందరు సినిమా పిల్లలుగా వుంటున్నారు. కృత్రిమమైన జీవితముగా వుంటున్నాది. Heart లేనే లేదు. Art is outside, heart is inside. కానీ, దానిని గుర్తించుకోటానికి ప్రయత్నించటం లేదు. పూర్వకాలంలో తల్లులు ఎంతో పవిత్రమైన సంస్కృతి కల్గి యింటిలో గాని బయటగానీ సంస్కృతిని అనుసరిస్తూ వుండేవారు. మంచి విషయములు వినేవారు. మంచి గ్రంథములు చదివేవారు. మంచి సాంప్రదాయమును నడచుకునే వారు. కనుక వారికి పుట్టే పిల్లలు మంచి పిల్లలుగా వుండేవారు. ఈనాటి తల్లులు యేరీతిగా వున్నారు? 24 గంటలు టీవి చూడడం, సినీమాలకు పోవటం, క్లబ్బుల్లో కూర్చోటం. కనుక, వారికి పుట్టే పిల్లలుకూడా టీవి పిల్లలై పోతున్నారు. ఎందుచేత? “యద్భావం తద్భవతి” బయటి దృశ్యమే లోపలకు చేరిపోతున్నాది. ఎట్లా? నేను ఒక కెమేరాను పట్టుకొని నీ వైపున త్రిప్పి క్లిక్ చేస్తే నీ ఫొటో యీ కెమేరాలో వచ్చి పడిపోతుంది. అదే రీతిగా బయటి దృశ్యము లోపల ప్రవేశిస్తుంది. ఈ తల్లులే పిల్లలకు దురభ్యాసములు నేర్పుతున్నారు. పరీక్ష సమయం వచ్చినా సరే, పిల్లలు టీవిముందు కూర్చొని చదువుకుంటూ వుంటారు. తల్లితండ్రులు తిండికూడను అక్కడకే తెచ్చిపెడతారు. యిది తల్లితండ్రులు చేయవలసిన పనికాదు. ‘పరీక్షలు వస్తున్నాయి, నీవు పోయి చదువుకో,’ అని వారిని చదివించాలి. ఈనాడు యిలాంటి తల్లితండ్రులే కరవైపోయారు. కనుక, యీనాటి పిల్లలు కేవలం artificial గా తయారౌతున్నారు.

**ఈనాడు మీరు మీ తల్లితండ్రులయందు కృతజ్ఞులుగా ఉంటే రేపు మీ పిల్లలు మీయందు కృతజ్ఞులుగా ఉంటారు**

ప్రేమస్వరూపులారా! మనది భారతదేశము. మనది త్యాగభూమి. మనది యోగభూమి. మనది కర్మభూమి. భోగభూమి కాదు. యీనాడు modern జీవితమంతా గడపాలని, western countriesను అనుసరించాలని జీవితమును వ్యర్థం చేసుకుంటున్నారు. యిది western countries ను అనుసరించటం కాదు wasting life. Don't waste time; time waste is life waste. Time is God. యిది తెలుసుకోవాలి.

sri sathyasai vahini amrutam

తల్లితండ్రుల ఆజ్ఞను శిరసావహించాలి. ఎందుకు అనుసరించాలి? యీనాడు నీ blood, నీ food, నీ head నీ parents gift. మొట్టమొదట తల్లితండ్రులకు కృతజ్ఞత చూపాలి. 'మాతృదేవోభవ, పితృదేవోభవ'. వీరికి ముందు gratitude యివ్వాలి. ఎందుకు యివ్వాలి అని మీరు ప్రశ్న వేయవచ్చు. ఈనాడు మీరు తల్లితండ్రులకు gratitude యిస్తే రేపు మీ పిల్లలు మీకు gratitude యిస్తారు. అదే reaction, reflection, resound. యీ ప్రకృతి కేవలము ఒక అద్దమువంటిది. ఈ ప్రపంచములో యేమి చేసినా దీని ఫలితము మనము అనుభవించే తీరాలి. ఈ శాసనమును ఎవరుకూడను కాదనటానికి వీలు కాదు. కనుక present లోపల చక్కగా విచారించు. ఈనాటి విద్యార్థులందరూ past, future రెండింటినే లక్ష్యములో పెట్టుకుంటున్నారు. Past is past, forget the past, it won't come back, future is not sure. రేపటివరకు నీవు వుంటావని ఏ విధముగా చెప్పగలవు? Don't brood over future. Past ను వదలిపెట్టు, future నీవు మరచిపో. Present ను లక్ష్యమునందు పెట్టుకో! It is not ordinary present, this is Omni-present. Past యొక్క result present లో వుంది. Future లోని results కూడా present లో వుంటుండాయి. పూర్వము ఏ విత్తనము నాటామో యిప్పుడు ఆ చెట్టు వస్తుంది. ఈనాడు ఎట్టి విత్తనము నాటుదుమో ముందుకు ఆ చెట్టే అవుతుంది. విద్యార్థులకు యీ విధమైన చక్కని బోధ చెయ్యాలి. Present is very important. దీనిని చక్కగా నీవు వినియోగించుకో. పవిత్రముగా దీనిని అనుభవించు. భవిష్యత్తు నీకు మంచిదిగా వస్తుంది. ఈ విధమైన ప్రబోధలు పుస్తకాలలో యేమాత్రము అందటంలేదు. ఇది పిల్లల తప్పుకాదు. తల్లితండ్రులు, గురువులు చక్కగా దీనిని అభివృద్ధిపరచాలి. దీనికి మరొక కారణముకూడా వుంది. సరియైన సిలబస్ గవర్నమెంటు చూచుకోవాలి. సిలబస్ యేమి వుందో గవర్నమెంటుకు యేమీ తెలియదు. సిలబస్‌ను సరైన రీతిగా వారికి అందించనప్పుడు యిది గవర్నమెంటు కాదు, ఆర్నమెంటు అవుతుంది. మనం మంచి సిలబస్ యివ్వాలి. అప్పుడే పిల్లలు మంచి ఉన్నత స్థితికి వస్తారు. యీనాటి పిల్లలే భావి భారతోద్ధారకులుగా తయారౌతారు.

**దేశ గౌరవమే మన గౌరవము; దేశ సౌభాగ్యమే మన సౌభాగ్యము**

sri sathyasai vachanamrutam

ప్రేమస్వరూపులారా! ముఖ్యముగా మన భారతదేశముపైన అభిమానము పెట్టుకోండి! దైవపూజ ఎంత ప్రధానమో దేశభక్తికూడను అంత ప్రధానము. వ్యక్తి అభివృద్ధికి సత్యము ఎంత అధారమో సమాజముయొక్క అభివృద్ధికి జాతీయత అంత ఆధారము. దేశము బాగుండినప్పుడే మనము బాగుంటాము. దేశగౌరవమే మన గౌరవము. దేశసౌభాగ్యమే మన సౌభాగ్యము. దేశసౌభాగ్యమును, దేశగౌరవమును మనము ఆశించాలి. దేశము ఏమైనా అయిపోనీ నేను మాత్రం బావుంటే చాలని నీటిపైన తైలపు బొట్టు మాదిరి జీవించరాదు. విశాలభావాన్ని పెంచుకోవాలి. దేశము మన దేశము.

**ఇది నాదు మాతృదేశము**
**ఇది నా ప్రియ మాతృభాష ఇది నా మతమం**
**చెదగొట్టి నుడువనేరక**
**బ్రతికిన జీవి యొకడైన వసుధను గలడా!**

భారతదేశమునకే ద్రోహము గావిస్తే తల్లికి ద్రోహము గావిస్తున్నట్టవుతుంది. రాముడు చెప్పాడు, 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అని. 'నా జన్మమునకు తల్లి యే రీతిగా దైవమో నేను జన్మించిన దేశముకూడను తల్లితో సమానం' అన్నాడు. భారతదేశములో పుట్టి, భారతదేశములో పెరిగి, భారతదేశముయొక్క గంగను త్రాగి, భారతదేశముయొక్క ఆహారమును భుజించి, భారతదేశమునకే కృతజ్ఞత అందించకుంటే యితరదేశములకిచ్చే కృతజ్ఞత సత్యమైనది ఎట్లా అవుతుంది? ఏ దేశీయుడైనా ఆ దేశమును గౌరవించాలి. జాతీయతా భావాన్ని పెంచుకోవాలి. ఈనాడు జాతీయతా భావము లేకపోవటంచేతనే మన భారతదేశము చిన్నాభిన్నమైపోతున్నాది.

కలసివుంటే కలదు మోక్షం. కలసి వుండాలి మనం. ఒక జాతి, ఒక సంస్కారము, ఒక నీతి, దేశము కాదు. అనేక జాతులు, అనేక సంస్కృతులు, అనేక నాగరికతలు, అనేక సంస్కారములు కలసినప్పుడే దేశమవుతుంది. అదే నిజమైన దేశము. దీనినే ఆధ్యాత్మికములో 'భిన్నత్వములో ఏకత్వము' unity in diversity అంటారు. ఏ విధంగా?

**Beings are many, breath is one,**

sri sathyasai vachanamrutam

**Jewels are many, gold is one,**
**Stars are many, sky is one,**
**Nations are many, earth is one**

యీ రకమైన ఐక్యతను మనం సంపాయించుకోవాలి. గులాబ్‌జాం, పాలకోవ, మిఠాయి, బర్ఫీ ఎన్నో స్వీట్లు చేస్తుంటాము. కానీ అన్నిటియందు పంచదార ఒక్కటే! కనుక, అందరియందు వున్న దైవము ఒక్కటే! God is one, goal is one. పేర్లు ఏమైనా పెట్టుకోవచ్చును.

**భారతీయులందరిది ఒకే కుటుంబము**

ప్రేమస్వరూపులారా! మత భేదములు పెంచుకోకండి! దురభిమానములు పెంచుకోకండి! పరమతములను దూషించకండి! ఏ మతమును మనం దూషించకూడదు.

**మతములన్ని చేరి మంచినే బోధించె**
**తెలిసి మెలగవలయు తెలివితోడ**
**మతులు మంచివైన మతమేది చెడ్డది**
**వినుము భారతీయ వీరసుతుడ!**

మన భారతదేశములో అన్ని మతములు సమానమే! ఎవరి నీతులు వారు చూచుకోండి. ఎవరి సిద్ధాంతములు వారు ఆచరించండి. కానీ, ఒకరినొకరు ద్వేషించకూడదు. అందరిని ఏకంగా చూచుకోవాలి. ఒక చిన్న ఉదాహరణము. సిక్కుల గురువైన గోవిందసింగ్ ఒక పద్యమును వ్రాశాడు. "సబ్‌కో సన్మతి దే భగవాన్" అంటూ. "ఈశ్వర్ అల్లా తేరేనాం, సబ్‌కో సన్మతి దే భగవాన్". గురు గోవింద్‌సింగ్ వ్రాసిన పద్యమిది. ఎంత గొప్ప విశాలమైన భావము? పవిత్ర సువర్ణమయమైన Golden Temple కి శంకుస్థాపన చేయవలసివచ్చింది. అప్పుడు మహమ్మదీయుల గురువైన మియామీర్ అనే ఆయనను తీసుకు వచ్చి పునాదిరాయిని వేయించాడు గురుగోవింద్‌సింగ్. యిక్కడ ఎంత ఐకమత్యము? అలాంటి ఐకమత్యముతో వుండిన ఒకే కుటుంబము యీనాడు ఛిన్నాభిన్నమై పోయింది. భారతీయులందరు ఒక కుటుంబము. అలాంటి భావమును పెంచుకోవాలి. అప్పుడే

sri sathyasai vachanamrutam

భారతదేశము తిరిగి ఆనందము ననుభవిస్తుంది. ప్రేమస్వరూపులారా! భగవచ్చింతన పెంచుకోండి! లోకసంబంధమైన వాంఛలు క్రమక్రమేణా తగ్గించుకోండి! అప్పుడే మానవత్వము అభివృద్ధి అవుతుంది.

**(తేదీ 27-01-1992న ధర్మక్షేత్రంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam